తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శనివారం
31 జనవరి 2026
పేజీలు : 8
Follow :



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెరగాలి

## ❑హౌసింగ్ డీఈఈ సాయిరామ్ రెడ్డి



**కారేపల్లి, జనవరి30(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈ సాయిరామ్ రెడ్డి సూచించారు. కారేపల్లి మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పోస్ట్ ఫ్యాక్టో వెరిఫికేషన్ ను సాయిరామ్ రెడ్డి అధ్వర్యం లో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరాం రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయించటంలో స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని పటిష్టంగా కొనసాగిస్తుందని తెలిపారు. నిబంధనల మేరకు ఫేజ్ వారీగా నిధులు జాప్యం లేకుండా లబ్ధిదారుల ఖాతాలోనే జమవు తున్నా యన్నారు. ప్రభుత్వం పేదలకు కల్పించిన అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హౌసింగ్ ఏఈ నాగేంద్ర బాబు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో ప్రారంభమైన
# సీఎం కప్ క్రీడా పోటీలు

**కారేపల్లి, జనవరి30(జనంసాక్షి):** కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఎం కప్ 2026 క్రీడా పోటీలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి.రెండు రోజులపాటు కొనసాగనున్న కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, యోగ, అథ్లెటిక్స్ ఆటల పోటీలను ఎంఈవో జయరాజు, తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై బైరు గోపిలు ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు యూనిఫామ్, క్రీడా సామాగ్రిని అందజేశారు. క్రీడలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు .క్రీడలతో క్రమశిక్షణ, సహనం, జట్టు భావన పెంపొందుతాయన్నారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన తర్వాత మండల జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి హైస్కూల్ హెచ్ఎం శ్యామ్, కేజీబీవీ ప్రత్యేక అధికారి జి.ఝాన్సీ సౌజన్య, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్.కటఅష్ణయ్య, సరస్వతి, మౌస, బాబు, అనంత్, అనూష, సీతారాం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## లారీ స్కూటీ ఢీకొని పోస్టల్ ఉద్యోగికి తీవ్ర గాయాలు



**కారేపల్లి, జనవరి30(జనంసాక్షి) :** కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో లారీ–స్కూటీ ఢీకొని పోస్టల్ ఉద్యోగికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం జోగు గూడెం తపాలా శాఖ బ్రాంచ్ కార్యాలయం లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్(బిపిఎం)గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ తన స్కూటీపై కారేపల్లి వైపు నుండి జోగుగూడెం వెళుతున్నాడు. ఈ క్రమంలో కారేపల్లి క్రాస్ రోడ్ బస్టాండ్ సెంటర్లో జోగుగూడెం వైపు మూల మలుపు తిరుగుతుండగా ఖమ్మం నుండి వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పోస్టల్ ఉద్యోగి ప్రవీణ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కారేపల్లి ఎస్సై బైరు గోపి బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన ప్రవీణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందినవాడిగా తోటి ఉద్యోగులు పేర్కొన్నారు.

వార్తా లోపలి పేజీలో

## కేసీఆర్‌పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి
### మందలపల్లి హైవేపై బీఆర్ఎస్ భారీ నిరసన

## ఇసుక స్టాక్ పాయింట్ సీజ్
### సర్పంచ్ సమాచారంతో స్పందించిన రెవెన్యూశాఖ


## పల్లెప్రకృతివనమా.. స్మశాన వాటికా..

## నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం
### నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

## నామినేషన్ల ప్రక్రియ బందోబస్తు
# పకడ్బందీగా నిర్వహించాలి
### అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు

వార్తా లోపలి పేజీలో

## ఉసిరికాయలపల్లిలో దొంగల హల్చల్



**కారేపల్లి, జనవరి30 (జనంసాక్షి) :** కారేపల్లి మండలం ఉసిరికాయల పల్లి గ్రామ పంచాయతీలో గత కొద్ది రోజులుగా దొంగలు హల్ చల్ చేస్తున్నారు. కిరాణా షాపులు, ఎవరు లేని ఇళ్ళను ఎంపిక చేసుకొని అర్ధరాత్రి ఇంటి తలుపులు పగులగొట్టి, కిటిక ఊచలు వంచి ఇండ్లలోకి చొరబడుతున్నారు. గురువారం రాత్రి బాలు కిరాణం, గుగులోత్ అరుణ ఇంటిలో చోరి జరిగి విలువైన వస్తువులు ఎత్తుకెళ్లారు. దీనికి సంబంధించి పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.



## ముగిసిన పుర పోరు నామినేషన్ల పర్వం
### నామినేషన్ దాఖల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికం

**చండూరు జనవరి 30 (జనంసాక్షి)** చండూరు మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం సందడిగా సాగింది. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ తాజా అధికారిక ప్రకటన ప్రకారం, శుక్రవారం రోజు నామినేషన్ల ప్రక్రియలో ప్రధాన పార్టీలు పోటాపోటీగా పాల్గొన్నాయి. అయితే, సంఖ్యాపరంగా చూస్తే కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది.మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 10 వార్డులకు గాను మొత్తం 84 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో విశేషమేమిటంటే, శుక్రవారం ఒక్క రోజే ఏకంగా 90 మంది అభ్యర్థులు 84 నామినేషన్లు దాఖలవడం స్థానికంగా ఎన్నికల వేడిని పెంచింది.ఇప్పటివరకు మొత్తం 120 మంది అభ్యర్థులు 117 నామినేషన్లు వేయడం జరిగినది.

మిగతా 7లో

## భారీ వేప వృక్షాలను అమ్ముకున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి
### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ



8లో



### ఏళ్లు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోని

# నందనం నీరా శుద్ధి కేంద్రం

**ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే ప్రారంభించాలి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్**

**భువనగిరి రూరల్ , జనవరి 30(జనంసాక్షి)**

ఏళ్లు గడుస్తున్నా నందనం గ్రామం నీరా శుద్ధి కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు భువనగిరి మండలం నందనం గ్రామంలోని నీరా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ సోదరుల కుటుంబాల ఉపాధి కొరకు తాటి బెల్లం, తాటి నీరా తయారు చేయుటకు ప్లాంట్లను నెలకొల్పి ఆర్థిక చేయూతను అందించేందుకు గత ప్రభుత్వం నీరా శుద్ధి కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పి ప్రారంభ దశలో ఆపేశారని అన్నారు. ఏళ్లు గడుస్తున్నా, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రారంభ దశకే పరిమితమైందని ఇంతవరకు ప్రారంభానికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే నీరా కేంద్రాన్ని ప్రారంభించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నందనం గ్రామ అధ్యక్షులు బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సిట్ పిలుపుతోఉలిక్కి పడుతున్న

# బిఆర్ఎస్ నాయకులు

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,చింతకుంట్ల వెంకన్న**

**తుంగతుర్తి జనవరి 30(జనంసాక్షి)**



ఫోన్ టాపింగ్ విషయంలో సిట్ పిలుపుతో బిఆర్ఎస్ నాయకులు ఆగం ఆగం అవుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం అవివేకమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు, శు క్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అందరి ఫోన్లు టైపింగ్ చేశారని స్వయాన కెసిఆర్ కూతురు కవిత ఆరోపిస్తుంది అని అన్నారు, ఆమె ప్రశ్నలకు జవాబు చెప్పలేక టిఆర్ఎస్ నాయకుల కు మతి పోతుందని అన్నారు ఫోన్ టాపింగ్ తో ప్రముఖుల ఫోన్లు కూడా టాపింగ్ చేశారని విమర్శించారు,, ఫోను టాపింగు చేయనప్పుడు టిఆర్ఎస్ నాయకులు భయపడడం ఎందుకని ప్రశ్నించారు, చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు, సిట్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరిని విచారణ కోసం పిలవడం జరుగుతుందని. విచారణ కు హాజరు కావలసినటువంటి బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు తోపాటు సిట్ విచారణ ఎదుర్కొంటున్న కేసీఆర్ ను విచారణ కు పిలిచారని అన్నారు .కానీప్రతి సందర్భంలో టిఆర్ఎస్ నాయకులు. కార్యకర్తలుధర్నాలు రాస్తారోకాలు మరియు దిష్టిబొమ్మల దగ్ధం వంటి నిరసనలు తెలియజేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఒక వైపుసిట్ విచారణకు గతంలో హాజరైన రామకృష్ణారావు గాని సంతోష్ రావు గాని పెద్దసారె కేసీఆర్ బాధ్యుడని ఒక వైపు చెప్తున్న సందర్భంలో మిగతా టిఆర్ఎస్ నాయకులు బుకాయించడం ఎంతవరకు సమంజసం అని అని అన్నారు, గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి కేసీఆర్ రాజకీయంగా నాయకుల యొక్క ఫోన్లను టాప్ చేసి అంతర్గత విషయాలు తెలుసుకొని రాజకీయ లబ్ధి కోసము పని చేశారని ఆరోపించారు, ఎవరు అవినీతి చేశారో ఎవరు ఫోన్ టాపింగ్ చేశారో సిట్ విచారణలో తెలుస్తుందని అన్నారు, .ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు ఈ అబద్ధాలు ప్రచారాన్ని విరమించాలని కోరారు.

# విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నెలకొల్పేందుకే పోటీలు

**ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ కళాశాలల క్రీడా పోటీలలోబహుమతు లు గెలుచుకున్న భువనగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాల విద్యార్థులు**

**భువనగిరి, జనవరి 30(జనంసాక్షి)**



ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర కళాశాలల క్రీడా పోటీలలో స్థానిక శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాల, భువనగిరి కి చెందిన విద్యార్థులు పలు బహుమతులు గెలుచుకున్నారు. 85వ ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ను పురస్కరించుకొని సికింద్రాబాద్ ఎస్పీ కళాశాలలో నిర్వహించిన ఇండోర్ మరియు అవుట్డోర్ క్రీడలలో మూడు మొదటి, ఒక ద్వితీయ బహుమతితో ఓవరాల్ ఛాంపియన్షిప్ రన్నర్ అప్ గా నిలవడం జరిగింది. 29 వ తేదీన జరిగిన ఈ పోటీలలో సుమారు 17 కళాశాలలు పోటీ పడగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాలకు వాలీబాల్ లో ప్రథమ స్థానం, టెన్ని కోయిట్ లో ప్రథమ స్థానం, షాట్ పట్ లో ప్రథమ మరియు ద్వితీయ స్థానం పొంది, పతకాల తో పాటు, క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిబిషన్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఆర్. సుఖేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.ఎన్. వంశ తిలక్, స్పోర్ట్స్ కన్వీనర్ ఆనంద్ బొల్ల మరియు ఇతర పాలక వర్గం గెలుపొందిన క్రీడాకారు లను ప్రత్యేకంగా అభినందించారు. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ మరియు ఎగ్జి బిషన్ సొసైటీ ప్రతినిధులు, కళాశాల వ్యాయా మ అధ్యాపకులు బి.పాండురంగం ని పాలక వర్గం అభినందించారు. మన కళాశాల క్రీడాకారులు ఓగా, ఎగ్జిబిషన్ సొసైటీ పరిధిలోని కళాశాల తో పోటీపడి పలు పథకాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ గంజి, అధ్యాపకులు శ్రీ పి. బాల్ రెడ్డి, శ్రీ కె. కిష్టయ్య, శ్రీమతి ఎన్. సుధ ఆనందం వ్యక్తపరిచారు.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సీట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా జనంసాక్షి జనవరి 30:** రాజకీయ కక్షతోనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌పై తప్పుడు కేసులు బనాయించి, రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో ప్రతిపక్షాన్ని భయపెట్టే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే, ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకుఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు. ప్రజల తరఫున గట్టిగా మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని, మాజీ మంత్రి హరీష్ రావు ని, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ గారిని ఎదుర్కోలేక,ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిపై అక్రమ కేసులతో దాడి చేయడం ఈ ప్రభుత్వ భయానికి నిదర్శనం అని, చట్టం, న్యాయవ్యవస్థలపై మాకు పూర్తి గౌరవం ఉందన్నారు.




## నందికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం

**నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

**హాలియా. జనం సాక్షి జనవరి 30**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి ఓటు అడుగు నైతిక హక్కు లేదని. నందికొండను 40 ఏళ్లుగా అనాదిగా వదిలేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని. బిఆర్ఎస్ హాయంలోనే నందికొండ మున్సిపాలిటీ చేసి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ దేనిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థితో కలిసి నామినేషన్ కేంద్రానికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలు సమన్వయకర్త గు జ్జ యుగేందర్రావు. చెన్ను సుందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**సూర్యాపేట మున్సిపాలిటీ 36వ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్, 34వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గండూరి ప్రకాష్**

# పీఆర్ఆర్  ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



**నాంపల్లి (జనంసాక్షి):** పీఆర్ఆర్  ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాంపల్లి మండల ం పెద్దాపురం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షితః, వృక్షో రక్షతి రక్షితః ఇంతకు ముందు లేని కొత్త పదం విద్యో రక్షతి రక్షితః అంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడోద్దని, భవిష్య త్తును నాశనం చేసుకోవద్దని విద్యను సరియైన ఆయుధంగా చేసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యార్థుల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇలాంటివారు అరుదుగా ఉంటారని వారి శ్రమను వారి పట్టుదలకు ప్రతిఫలంగా విద్యార్థులు మంచి ఫలితాలతో వారికి బహుమతిగా ఇవ్వాలని సందర్భంగా ఆయన ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ను అభినందించారు గతంలో చదువుకునే సమయంలో పాఠశాలలో కనీస వసతులు కూడ లేవని ఐన కష్టపడి ఈ స్థాయికి చేరాము , క్రమశిక్షణతో చదివిన చదువు ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానానికి చేరుస్తుందని తెలిపారు. ఇప్పుడు కష్టపడి చదివి తేనే మంచి ఫలితాలు వస్తాయని లక్ష్యం పెట్టుకుంటేనే భవిష్యత్తులో సంతోషంగా గౌరవంగా ఉంటామని ఆయన విద్యార్థులకు సూచించారు లిపిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావులి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మండల మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురం గారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది దీనిలో భాగంగా విద్యార్థులకు సంబంధించిన ఎక్ససైజ్ మెటీరియల్ ను డీఎస్పీ సీఐ ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆంజనేయులు రఘునందన్ సుమలత బాల లింగ మ్మ కోటేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే మధిర మున్సిపాలిటీ అభివృద్ధి

- అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
- 4వ వార్డు ఇల్లందలపాడు కాంగ్రెస్ అభ్యర్థిగా సామినేని సుజాత నామినేషన్ దాఖలాలు



**మధిర, జనవరి 30 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మధిర మున్సిపల్ కౌన్సిలర్ల   నామినేషన్ల దాఖలు సందర్భంగా కాంగ్రె స్ పార్టీ అభ్యర్థిగా సామినేని సుజాత మధిర మున్సిపాలిటీలోని ఇల్లందుల పాడు 4వ వార్డ్ కు నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సూర్యదేవర కోటేశ్వర రావు మాట్లాడుతూ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు .గతంలో మున్సిపాలిటీని పాలించిన బిఆర్ఎస్ మధిర అభివృద్ధిని పట్టించుకోలేదని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపిం చారు.మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు స్వామి రామనాథం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోట డేవిడ్, గోపీనాథ్,బోడేపూడి  పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ



**మధిర, జనవరి 30 (జనంసాక్షి):** మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్ర మంలో భాగంగా  శుక్రవారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాల యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది. అన్నదాన కార్య క్రమాన్ని  మధిర వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు దోసపాటి కళ్యాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల దేవాలయ కమిటీని అభినం దించారు.కటకం నరసింహారావు ,ధర్మపత్ని కస్తూరిబాయి ,కుటుంబ సభ్యులు,శాఖమూడి రంగారావు,ధర్మపత్ని రమాదేవి కుమార్తె హాసిని పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, అన్నదాన కమిటీ చైర్మన్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు, గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేతేపల్లి గ్రామంలో 25kv కరెంట్ బుడ్డీని ప్రారంభించిన సర్పంచ్ పెరికేటి రమేష్



**నాంపల్లి (జనంసాక్షి):**  ఈ రోజు కేతేపల్లి గ్రామంలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సహకారంతో  గతంలో మంజూరు అయినటువంటి  25ఎజ కరెంట్ బుడ్డీకి గ్రామంలోని కొన్ని వీధులను గ్రామ లైన్ మెన్ గారితో కనెక్షన్ కల్పించి సర్పంచ్ పెరికేటి రమేష్ మరియు ఉప సర్పంచ్ పల్లేటి దీపిక వెంకటేష్ గారి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్మెన్ సుధాకర్, వార్డు మెంబర్లు పల్లేటి కర్ణాకర్,పగిళ్ల అశోక్,ఒగ్గు యాదమ్మ వెంకటయ్య,గ్రామ యువకులు దండిగ లింగయ్య,పెరిగేటి జగన్,చేపూరి శ్రీను,కుందేల నగేష్, ఆకులపల్లి నరేష్,పోలేపల్లి ప్రదీప్, పెరికేటి మహేష్,వంగూరు నరసింహ, వడ్లకొండ పరమేశు,పిల్లి ఎల్లయ్య,రేగోజు విగ్నేష్ పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన గండూరి జనార్ధన్
- కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల



**చండూరు జనవరి 30 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల వేళ చండూరులో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. శుక్రవారం కాంగ్రెస్ ముఖ్య నాయకుడు గండూరు జనార్ధన్ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో గండూరు జనార్ధన్ వంటి బలమైన నాయకుడు పార్టీలో చేరడం బీఆర్ఎస్‌కు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ... కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతోనే నాయకులు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఎన్నికల్లో చండూరు మున్సిపాలి టీపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు అనంతరం 8 వ వార్డు బి.ఆర్.ఎస కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో చండూర్ మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, టౌన్ పార్టీ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, తేలుకుంట్ల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కన్నయ్యకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ నెల్లికంటి



**నాంపల్లి (జనంసాక్షి):** 2023వ సంవత్సరంలో మునుగోడు నియోజ కవర్గంలో ఉన్న మండలాల మీదుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టిన శాసన మండలి సభ్యులు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి పాదయాత్ర బృందం చేరుకున్న సందర్భంగా అదే గ్రామానికి చెందిన ముదిగొండ కన్నయ్య కాలు లేక ఇబ్బంది పడడం చూసి ఎమ్మెల్సీ పాదయాత్రలో ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా జిల్లా అధికారులతో మాట్లాడి శుక్రవా రం ముదిగొండ కన్నయ్యకు బ్యాటరీ ట్రై సైకిల్ అందజేశారు. కన్నయ్య మాట్లాడుతూ తన ఆరోగ్య పరిస్థితి చూసి, నేను పడుతున్న బాధలు గ్రహి ంచి, వంటికాలుతో ఇబ్బంది పడుతున్న నాకు బ్యాటరీ ట్రై సైకిల్ సహకా రం అందించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహారుద్ర యాగంలో పాల్గొన్న ఈటెల

## శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం తరుపున ముఖ్య అతిథులను సన్మానించిన రవీందర్ రెడ్డి



**నాంపల్లి (జనంసాక్షి):**  ఈ రోజు నాంపల్లి మండల మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గారు హైదరాబాద్ లోని రాగన్న గూడా లో శ్రీ శ్రీ రేణుక రాజ  రాజేశ్వరి  పీఠం  ఆధ్వర్యంలో  పీఠాధిపతి మెల్లూరు నవీన్ శర్మ గారి సమక్షంలో జరుగుతున్న  మహా రుద్ర సహిత సహస్ర చండీ మహాయాగానికి హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ గారిని సాదరంగా ఆహ్వానించి సంప్రదాయ దుస్తువులలో ఉన్న వారిని శివలింగ అభిషేకం,యాగశాల సందర్శన, అమ్మవారి దర్శనం, అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి. శాలువాలతో, మెమెంటో సన్మానించారు.

# 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పడిదల రవి నామినేషన్ దాఖలు



**సూర్యాపేట(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పడిదల రవి నామినేషన్ దాఖలు చేశారు.

# అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ఎత్తి వేయాలి

### మాజీ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి జనవరి 30 (జనంసాక్షి):** సిట్ విచారణ పేరుతో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ కు నోటిస్ ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ అధికారంలో వచ్చిన రెండు సంవత్సరాలుగా ఫోన్ ట్యాపింగ్ పేరుతో హరీష్ రావు. కేటీఆర్.

సంతోష్ లతో పాటు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను వేధించదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు, ఆయనపై మోపిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్. మాజీ వైస్ ఎంపీపీ లు మట్టిపెల్లి శ్రీశైలం యాదవ్ దొంగరి శ్రీనివాస్.సర్పంచ్ లు. శ్రీనివాస్ రెడ్డి. మనోజ్. రమేష్. కర్ణాకర్ మండల నాయకులు. మల్యాల రాములు. గుడిపాటి వీరయ్య. కడారి దాసు. గోపగాని రమేష్ మట్టిపెల్లి వెంకట్. సోమేశ. యాకూబ్. గునిగంటి యాదగిరి.. తునికి లక్ష్మి. గోపగాని శ్రీనివాస్.మల్లేష్..బొజ్జ సాయికిరణ్. వెంకటేష్ భాస్కర్. గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## 48వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ మీరా నామినేషన్ దాఖలు



**సూర్యాపేట (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట మున్సి పాలిటీ 48వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా షేక్ మీరా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## కౌన్సిలర్ అభ్యర్థిగా చింత నవీన్ నామినేషన్ దాఖలు



**సూర్యాపేట(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా చింత నవీన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సయ్యద్ తన్వీర్ నామినేషన్ దాఖలు



**సూర్యాపేట(జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సయ్యద్ తన్వీర్ హుస్సేన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తహసిల్దార్ నరేందర్

**కొండమల్లేపల్లి, జనవరి 30 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణంలో వెల సిన శ్రీ జగన్మాత రేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షిక కళ్యాణ మహోత్సవాలు పట్టణ కేంద్రంలో శుక్రవారం పండితులు బ్రహ్మశ్రీ చానగొండ శివ కిరణ్ శర్మ, అభిమళ్ల నరసింహచార్యుల ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయాన్ని తహసిల్దార్ నరేందర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు నిర్మాణదాత, సల్వాధి ధనిష్ట సుశీల దంపతులు, అర్చక పండితులు తహసిల్దార్ ను ఆలయంలోకి సాధరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసం తో షాలు, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురవాలని దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని చల్లని తల్లి దయతో అందరి కోర్కెలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ అమ్మవారికి ప్రత్యేక పూజలతో ప్రార్థించాన న్నారు. వారివెంట వార్డు సభ్యుడు గంట మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భూతరాజు సత్తయ్య, సల్వాది నాగరాజు, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వెంకటి శేఖర్ రెడ్డి నామినేషన్ దాఖలు

**సూర్యాపేట (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా వెంకటి శేఖర్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మొరిశెట్టి నివేదిత లక్షాద్రి నామినేషన్ దాఖలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ 46వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా మొరిశెట్టి నివేదిత లక్షాద్రి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు.

## వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం



**మేళ్లచెరువు (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం నందీశ్వర విగ్రహానికి, వేద పండితులైన బ్రాహ్మణోత్తములచే, అత్యంత వైభవంగా నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. నందీశ్వరుడికి ప్రత్యేక అభిషేకం భక్తులను ఆకట్టుకుంది. సమస్త దోషాలు పరిహారముకై జాతకంలో ఉండే సకల దోషాల నివృత్తికై, పితృ దోష పరిహారానికై, మన జాతకంలో ఉండే దోషాల పరిహారం కొరకు, దేవాలయంలో విశేష పంచామృత రుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని, ఆలయ అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మ కొంకపాక ధనుంజయ శర్మలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## స్పర్శ్ కుష్టు వ్యాధి పై అవగాహన



**నూతనకల్ జనవరి 30 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్పర్ష్ కుష్టు వ్యాధి పై డాక్టర్ ఆశ్రిత విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం "వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం" అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ఉంటుంది. డాక్టర్ ఆశ్రిత ఎం ఓ మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, చెవులపై ,వీపుపై ,ఎదపై నొప్పిలేని బొడిపెలు, అరచేతులు అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, కాళ్లకు చెప్పులు జారిపోవడం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం, చేతి వేళ్ళు కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తల కు, ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే ని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం డి టి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయంచేయవచ్చని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి గ్రామంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లిఖార్జున్, సామాజిక ఆరోగ్య అధికారి లావుడ్య చరణ్ నాయక్ , ప్రధానోపాధ్యాయుడు మోతిలాల్ ఉపాధ్యాయులు,సూపర్వైజర్ . చిన్ని ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు

### నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 90 నామినేషన్లు దాఖలు

**నేరేడుచర్ల (జనంసాక్షి) :** మున్సిపాలిటీలో నామినేషన్ల పర్వం ముగిసింది. మొత్తం 90 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు. మున్సిపాలిటీలో 15 వార్డులలో కాంగ్రెస్ 33, బిఆర్ఎస్ 19, బిజెపి 18, సిపిఎం 4, టిడిపి 1, ఆర్ పి ఓ ఎస్ 2 స్వతంత్రులు 13, అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు తెలిపారు.చివరి రోజు నామినేషన్లు జోరుగా కొనసాగాయి.అభ్యర్థులు పెద్ద ఎత్తున నామపత్రాలు సమర్పించేందుకు తరలివచ్చారు.

## పోటెత్తిన నామినేషన్లు..

## చివరి ఒక్కరోజే 95 నామినేషన్లు దాఖలు

### 12 వార్డులకు 135 నామినేషన్‌లు

### ఏడవ వార్డుకు అత్యధికంగా 16 నామినేషన్లు దాఖలు



**హాలియా (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను 135 నామినేషన్లు వచ్చాయి. బుధవారం 40 నామినేషన్లు దాఖలు కాగా చివరి రోజు గురువారం 95 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. ఇందులో ఒకటో వార్డుకు 12, రెండవ వార్డుకు 13, మూడో వార్డుకు 11, 4వ వార్డుకు 14, ఐదవ వార్డుకు 15, ఆరో వార్డుకు 11, ఏడో వార్డుకు 16, 8 వ వార్డుకు 09, 9 వ వార్డుకు 13, పదవ వార్డుకు 05, 11వ వార్డుకు 06, 12వ వార్డుకు 10 నామినేషన్లు చొప్పున దాఖలు అయ్యాయి. పార్టీల వారీగా కాంగ్రెస్ పార్టీ 61, బిఆర్ఎస్ 40 బిజెపి 11, ఇండిపెండెంట్లు 19 బీఎస్పీ 04 నామినేషన్లు దాఖలు చేశారు.

## ఫిబ్రవరి 1న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్



**సూర్యాపేట (జనంసాక్షి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 10,14,18 విభాగాలలో బాల బాలికలకు చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న ట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 1న ఉదయం 10 గంటలకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు షీల్డ్స్ అందిం చనున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ క్రీడాకా రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు ఎల్.సతీష్ కుమార్ సెల్ నెంబర్ 9394753343లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు

**తుంగతుర్తి జనవరి 30 (జనంసాక్షి):** గాంధీజీ చూపించిన శాంతి సత్యాగ్రహం , అహింస మార్గంలో బ్రిటీష్ వారి పాలనను భారతదేశం నుండి తరిమికొట్టిన గాంధీజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలో మెయిన్ రోడ్ పై గాంధీజీ విగ్రహం వద్ద గాంధీజీ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సహాయంగా ఉన్న ప్రజల్లో ఆత్మవిశ్వాస నిలిపి అహింస మార్గంలోనే బ్రిటిష్ వారిని ఓడించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు రావడంలో ప్రముఖ పాత్ర పోషించాడని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య, ఈగ నాగన్న, పాలవరపు సంతోష్, శ్రీహరి, తల్లాడ బిక్షం, బండారు వినయ్ కుమార్, ఓరుగంటి శ్రీను, ఓరుగంటి సుభాష్, తల్లాడ కేదారి పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**హాలియా (జనంసాక్షి):** మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను హాలియా వాసవి వంత క్లబ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను శుక్రవారంనాడు ఘనంగా నిర్వహించారు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై య వీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అహి శీసా సత్యాగ్రహం వినాదంతో పోరాటం చేసి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు నేటియువత ఆయన ఆదర్శంగా తీసుకుని నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కె సా శేఖరు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి ఆర్యవైశ్య సంఘం నాయకులు మిట్టపల్లి వాసులు అనుముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్య నల్గొండ జిల్లా ఆర్య వైశ్యా సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ లింగయ్య హాలియా పట్టణ ఆర్య సంఘ అధ్యక్షులు మంచుకొండ ప్రభాకర్ వీరమళ్ళ కృష్ణయ్య కొండూరు వెంకటేశ్వర్లు కొండూరు గణేష్ కొండూరు శోభన్ బాబు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశం

### భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి, జనవరి 30(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడిన అనంతరం భువనగిరి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ 30 మంది అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బండ నరేందర్ రెడ్డి ,భువనగిరి మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి వార్డులకు సంబంధించిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాల ని తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సీపీఎం,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న గాలయ్యను సన్మానించిన నాయకులు



**రామన్నపేట, జనవరి 30 (జనంసాక్షి):** రామన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్అస్టెంట్ గాలయ్య ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందున జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కక్కిరేణి రవీందర్, మినుముల సందీప్, సోషల్ మీడియాలో మండల కోఆర్డినేటర్ ఎండి అజార్, మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

- చివరి రోజు 84 నామినేషన్లు దాఖలు
- ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ఎలక్షన్ ఆఫీసర్ గౌతమి



**భూదాన్ పోచంపల్లి, జనవరి 30 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ముగిసింది. మొత్తం 13 వార్డులకుగాను 84 నామినేషన్‌లు దాఖలయ్యాయి. పార్టీ వారీగా కాంగ్రెస్ 31, బిఆర్ఎస్ 31, బీజేపీ 19, సిపిఎం 2, స్వతంత్ర అభ్యర్థి 1 నామినేషన్లు వేశారు. వార్డ్ ల వారిగా 1వ వార్డ్ 8, 2వ వార్డ్ 5, 3వ వార్డ్ 9, 4వ వార్డ్ 8, 5వ వార్డ్ 5, 6వ వార్డ్ 5, 7వ వార్డ్ 9, 8వ వార్డ్ 6, 9వ వార్డ్ 7, 10వ వార్డ్ 5, 11వ వార్డ్ 7, 12వ వార్డ్ 5, 13వ వార్డ్ 5 నామినేషన్లు దాఖాలు అయ్యాయి. రాష్ట్ర ఎలక్షన్ ఆఫీసర్ గౌతమి తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి అంజన్ రెడ్డి, రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, మజీద్, దామోదర్ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్ రాజేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కల్లేపల్లి నరేష్



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రజా యుద్ధనౌక, విప్లవ కవి గద్దర్ జయంతిని పురస్కరించుకొని హైద్రాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రా మారావు కళామందిరంలో గురువారం రాత్రి ఫాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్, ఇండో కెనెడి యన్ యూత్ కౌన్సిల్,పుడమి సాహితి వేదిక సంస్థల సంయుక్త నిర్వహణలో అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి,డా.జీవి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా సూర్యాపేటకు చెందిన తెలంగాణ దళిత విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,రాఘవేంద్ర డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రొప్రైటర్, ఐఎన్టియుసి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కల్లేపల్లి నరేష్ గద్దర్ స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ సాంస్కృతిక, సామాజిక, సాహిత్య రంగంలో సమాజాన్ని జాగృతం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించిన ప్రజాయుద్ధ నౌక, జానపద వాగ్గేయ కారుడు, విప్లవ కవి గద్దర్ అన్న యాదిలో జాతీయ స్ఫూర్తి పురస్కార జ్ఞాపక, ప్రశంశ పత్రం అందుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాటలతో కీలక పాత్ర పోషించిన గద్దర్ తెలంగాణ గుండె చప్పుడు అని కొనియాడారు. పుడమి సాహితి వేదిక చైర్మన్ చిలుముల బాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేణుగోపాల చారి, పురస్కారాల ప్రదాత, గద్దర్ కుమార్తె డాక్టర్ జివి వెన్నెల గద్దర్, ఇండో కెనెడియన్ యూత్ కౌన్సిల్ వ్యవస్థాపకులు రొయ్యూరు శేష సాయి, టిటిడి బోర్డు పూర్వ సభ్యులు ధరావత్ బాల్ సన్ నాయక్, పారిశ్రామిక వేత్త డాక్టర్ యామినేని ఉప్పల్ రావు, సామాజికవేత్త గొల్లమందల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగం



**హాలియా, జనవరి 30 (జనంసాక్షి):** నల్లగొండ జిల్లా, నిడమనూరు జూనియర్ సివిల్ న్యాయస్థానం పరిధిలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు కొనసాగు తున్నాయి. ఈ ఎన్నికలలో భాగంగా నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## తుంగతుర్తిలో ప్రశాంతంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు




**తుంగతుర్తి జనవరి 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ప్రశాంతంగా నిర్వహించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ న్యాయవాది ఎండి పర్వీన్ తెలిపారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని దీంతో 100% పోలింగ్ నమోదు కావడం విశేషం అని అన్నారు . ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నపర్తి జ్ఞాన సుందర్ మాట్లాడుతూ దీర్ఘకాలం తరువాత న్యాయవాదులు తమ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకున్నారని తెలిపారు. న్యాయవాదుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, వృత్తిపరమైన బాధ్యత భావన ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించిందన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా, సవ్యంగా జరిగిందని, ఇందుకు సహకరించిన అందరూ న్యాయవాదులకు, ఎన్నికల సిబ్బందికి, బార్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## 12వ వార్డు కౌన్సిలర్‌గా తడక వెంకటేశ్వర్లు నామినేషన్




**భూదాన్ పోచంపల్లి, జనవరి 30 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తడక వెంకటేశ్వర్లు 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఆయన శ్రీ మార్కండేయ స్వామి, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం నామినేషన్ కేంద్రానికి చేరుకుని ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని ఆయనకు సంఘీభావం తెలిపారు.

## బోరు బావుల గణన పరిశీలన

**నూతనకల్ జనవరి 30 (జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 7వ చిన్న నీటిపారుదల గణన మరియు 2వ నీటి వనరుల గణన మండలంలో కొనసాగుతున్నాయి. ఈ గణన కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు శుక్రవారం రాష్ట్ర ఆర్థిక గణాంక శాఖ ఉపసంచాలకులు నందిని మండలంలో శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి గణన పనులను పరిశీలించడం జరిగింది. ఈ గణనలో మండల పరిధిలోని అన్ని భూగర్భ జల వనరులు బోర్లు, బావులు అలాగే అన్ని ఉపరితల జల వనరులు చెరువులు, కుంటలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకములు మరియు ఇతర నీటి వనరులు పూర్తిస్థాయిలో నమోదు చేయబడతాయని ఆమె తెలిపారు. జల వనరుల గణన మండల పరిధిలోని అన్ని రకాల నీటి వనరులు చెరువులు, కుంటలు, సరస్సులు, కాలువలు, ట్యాంకులు మొదలైనవి వాటి సంఖ్య, విస్తీర్ణం, వినియోగం, ప్రస్తుత స్థితి వంటి వివరాలను సేకరించి నమోదు చేయడాన్ని జల వనరుల గణన అంటారు ఈ గణన ద్వారా నీటి వనరులపై ఖచ్చితమైన సమాచారం సేకరించి, భవిష్యత్తులో నీటిపారుదల ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు విధాన నిర్ణయాలకు ఉపయోగపడుతుందని తహసిల్దార్ శ్రీనివాస రావు పేర్కొన్నా రు. గణన సక్రమంగా పూర్తి కావడానికి ప్రజలు, రైతులు పూర్తి స్థాయిలో అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఓ ఎల్ కిషన్, తహసిల్దార్ శ్రీనివాసరావు, గణాంక అధికారి విరామారావు, తిరుమలేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు



## ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్దమామ శ్రీరాములు నామినేషన్



**సూర్యాపేట (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల చివరి రోజు శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ ఏడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా పెద్దమామ శ్రీరాములు నామినేషన్ వేశారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**రామన్నపేట, జనవరి 30 (జనంసాక్షి):** పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, వనం చంద్రశేఖర్, సాల్వేర్ అశోక్, బుద్ధ సాలయ్య, గోదాసు శ్రీమన్నారాయణ, అమ్మద లక్ష్మణ్, కోట సుధాకర్, కొమ్ము రామస్వామి, ఎండి రిజ్వాన్, ఎండి అజార్, చింతల కృష్ణ, గుంటి శీను, ఎండి వహీద్, వెంకట్ రెడ్డి, మోటె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ మహోత్సవం



**చండ్రుగొండ, జనవరి 30 (జనంసాక్షి):** చండ్రుగొండ మండల ఎంఈఓ గా పనిచేస్తూ పదవి విరమణ పొందిన మహంకాళి సత్యనారాయణను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. రేపల్లెవాడ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తూ చండ్రుగొండ మండల ఎంఈఓ గా తనదైన శైలిలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో కలిసి తీర్చిదిద్దారని వక్తలు పేర్కొన్నారు. వృత్తిలో నిబద్ధతను పాటిస్తూ విద్యార్థుల పట్ల వారి బాగోగులను చూసుకుంటూ అటు రేపల్లెవాడ పాఠశాలలో గ్రామస్తుల నుండి విద్యార్థుల నుండి మన్ననలు పొందిన మహంకాళి సత్యనారాయణ దంపతులను విద్యార్థులు గ్రామస్తులు వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామస్తులు బంధువులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 1వ వార్డు కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా వరపర్ల బాబురావు



**వైరా జనవరి 30న (జనంసాక్షి):** మున్సిపాలిటీలో 1వ వార్డు కౌన్సిలర్ బరిలో కాంగ్రెస్ పార్టీ నుంచి వరపర్ల బాబురావు పోటీ చేస్తున్నారు. శుక్రవారం నాడు భారీ జన సందోహంతో, ర్యాలీతో 1 వ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసినారు. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్ర పోషిస్తు,ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనునిత్యం పనిచేస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ, వాలీబాల్ పోటీలకు సర్వం సిద్ధం

ఏర్పాట్లు పూర్తి చేసిన ఎంపీడీఓ మహేష్

**గుర్రంపోడు జనవరి 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2025-26 పోటీల్లో భాగంగా, ఈ నెల 31న గుర్రంపోడు మండల స్థాయి టోర్నమెంట్‌లను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్ వేదికగా శనివారం ఉదయం 9 గంటలకు ఈ క్రీడా పోటీలు ప్రారంభమవుతాయని ఆయన పేర్కొన్నారు. మండల స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ మరియు కరాటే విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని వివరించారు. కాగా, యోగా మరియు చెస్ పోటీలు నేరుగా జిల్లా స్థాయిలోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ క్రీడా ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున సహకరించాలని ఎంపీడీఓ కోరారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో శ్రీదేవి



**చండూరు జనవరి 30 (జనంసాక్షి):** చండూరు పురపాలక సంఘం ఎన్నికల సందడి మొదలైన నేపథ్యంలో.. నామినేషన్ల ఘట్టాన్ని ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో శుక్రవారం నాడు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీదేవి చండూరులోని నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె నామినేషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం వసతులు ఉన్నాయా.. లేదా... అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు, వారి వెంట వచ్చే ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద తాగునీరు, సీటింగ్ వంటి కనీస సౌకర్యాలతో పాటు, శాంతిభద్రతల విషయంలోనూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొత్తం సజావుగా, పారదర్శకంగా సాగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు స్థానిక రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత ఈఓ రజని కుమారిని సన్మానించిన భ్రమరాంబిక సేవాసమితి

**పెనుబల్లి, జనవరి 30 (జనంసాక్షి):** పెనుబల్లి మండల భ్రమరాంబికా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ ఈఓ అవార్డు గ్రహీత, నీలాద్రి దేవస్థానం ఈవోరజని కుమారిని ఘనంగా సన్మానించారు. ఈవో రజని కుమారి పాల్వంచ పెద్దమ్మ గుడి, కొత్తగూడెం గణేష్ టెంపుల్, నీలాద్రీశ్వర స్వామి దేవస్థానానికి ఈవో గా పని చేస్తూ విశేషసేవలు, ప్రజాదరణ పొందినందుకుగాను గుర్తింపుగా జనవరి 26న కలెక్టర్ చేతులు మీదుగా జిల్లా ఉత్తమ ఈవో అవార్డును అందుకున్నారు, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భ్రమరాంబికా సేవా సమితి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ గోదా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ని లాద్రీశ్వర స్వామిఆలయంలో ఈఓ ని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీకటి చిన్న నరసింహ రావు,అర్చకులు విజయకుమార్, భ్రమరాంబిక సేవ సమితి సభ్యులు పొట్లపల్లి కృష్ణ, శివారెడ్డి అర్వపల్లి రమాదేవి, రాధిక ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నామినేషన్ల ప్రక్రియ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలి

**- అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు**

**ఖమ్మం రూరల్, జనవరి 30(జనంసాక్షి):**
ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా గుదిమళ్ళ గ్రామం లోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, ఎన్నికల విధుల పట్ల పోలీస్ అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యాలయాల్లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## జాతిపితకు నివాళులర్పించిన వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ

**ముఖ్య అతిథిగా చారుగుళ్ళ శ్రీనివాస్**




**భద్రాచలం జనవరి 30 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పాత మార్కెట్ లో ఉన్న గాంధీ విగ్రహాన్ని నవీకరించి, పూలమాల లు వేసి నివాళులు అర్పించి, అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ వి 106ఏ గవర్నర్ ప్రోగ్రాం గోల్డెన్ కే సి జి ఎఫ్ చారిగొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ సర్వీసెస్ రేపాక దనుంజయ రాజ మనోహర్, క్యాబినెట్ ట్రెజరర్ కే సి జి ఎఫ్ ఉడతా నగేష్ కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శీమకుర్తి రాజ మనోహర్, జోన్ చైర్ పర్సన్ కే సి జి ఎఫ్ బచ్చు సాగర్, వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, సెక్రటరీ పెనుగొండ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రేపాక సాయి అఖిల్, సముద్రాల అనిల్ కుమార్, రేపాక రామారావు, లీల కృష్ణ, రేపాక హరి తదితరులు పాల్గొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం తరుపు నుండి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కొత్తా రామకృష్ణ, ఆర్యవైశ్య సత్రం మేనేజింగ్ ట్రస్టీ యశోద రాంబాబు, పద్మనాభుని వాసు, కొంజెర్ల ముత్తేశ్వరరావు, యండురి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పుర పోరు నామినేషన్ల పర్వం

**నామినేషన్ దాఖల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధికం**

దాఖలైన నామినేషన్లు పార్టీల వారీగా కాంగ్రెస్ : 45 (అత్యధికం)
బీజేపీ: 20స్వతంత్ర అభ్యర్థులు: 16 బీఆర్ఎస్: 26
బీఎస్పీ: 3 ఇతరులు: 7 (గమనిక: ఆప్, సీపీఎం, ఎంఐఎం, టీడీపీ, వైసీపీ పార్టీల నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.) చండూరు మున్సిపాలిటీ కమిషనర్ మరియు ఎన్నికల అధికారులు ఈ వివరాలను ధృవీకరించారు. త్వరలో జరగనున్న నామినేషన్ల ఉపసంహరణ మరియు తుది జాబితా ప్రకటన తర్వాత చండూరు ఎన్నికల ముఖచిత్రంపై పూర్తి స్పష్టత రానుంది.

## వాసవి క్లబ్,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం..

**వాసవి క్లబ్ డిస్టిక్ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్**

**మణుగూరు, జనవరి 30 (జనంసాక్షి):**
మణు మణుగూరు మండలం తోగూడెం గ్రామంలో రెండు సంవత్సరాలకొకసారి అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతర జరుగుతుంది. ఈ జాతరకు.వచ్చే భక్తులకు మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని వాసవీక్లబ్ వి.106 ఏ గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సుమారు 16 వేల మందికి అన్న ప్రసాదాలు అందించటం అభినందనీయం అన్నారు. కార్యక్రమాన్ని కేబినెట్ సభ్యులు రేపాక రాజమనోహర్, ఉడతా నగేశకుమార్, సీమకుర్తి రాజమనోహర్, లీలాకృష్ణలతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. 28,29,30 తేదీలలో ఆదివాసీలు అత్యంత అభిమానంతో ఆరాధించే వనదేవతలకు వేలాది మంది భక్తులు వస్తుంటారని అలాంటి వారికి మూడు రోజుల్లో వేల మందికి ఉచిత అన్నదానం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సదుపాయం కల్పించడం గర్వించదగిన విషయం అన్నారు. వేలాది మంది భక్తులు అన్నదానం సద్వినియోగం చేసుకోవటం చాలా సంతోషకరం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మణుగూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్ ఆధ్వర్యంలో గవర్నర్ చారుగుల్ల శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం మణుగూరు వాసవి క్లబ్, పినపాక నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘాలు, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి భక్తులకు అన్ని రకాల సేవలు అందించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు వాసవీక్లబ్ ఉపాధ్యక్షుడు గౌరీ శంకర్, కార్యదర్శి కిశోర్, సూర్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కత్తిరాము, మణుగూరు వర్తక సంఘం అధ్యక్షుడు, శివ కామేశ్వరి గ్రూప్





డైరెక్టర్స్ దోసపాటి నాగేశ్వరరావు, పిచ్చేశ్వరరావు, రాము, వాసవీక్లబ్ ముఖ్య ప్రతినిధులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాధ గుప్తా, దింటకుర్తి బ్రహ్మయ్య, చిట్టూరి శేషు కుమార్, చిత్తలూరీ రమేష్ బాబు, కొల్లూరి మోహన్ రావు, దుగ్గి సతీష్, దర్శి మధు, దోసపాటి రోజా రాణి, పద్మజ, దూపగుంట్ల రమేష్, ఆర్యవైశ్య అశ్వాపురం సంఘ ప్రతినిధులు కోటగిరి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ విచారణ పేరుతో కేసీఆర్‌కు నోటీస్ ఇవ్వటం దుర్మార్గమైన చర్య

**○బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ**

**భద్రాచలం జనవరి 30 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధకుడు పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని స్వర్ణ యుగంగా నడిపిన వ్యక్తి కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే సూర్యుడిపై ఉమ్మేసినట్టేనని బిఆర్ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ అన్నారు. ఫోన్ టాపింగ్ పేరుతో మాజీ ముఖ్యమంత్రి కి నోటీస్ ఇవ్వడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. అసలు ముఖ్యమంత్రి కి ఫోన్ టాపింగ్ కి సంబంధం ఉండదని కేవలం రాజకీయ క్రీడల్లో భాగంగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో రేవంత్ రెడ్డి దిట్ట అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం నిరంతరం ప్రజల తరఫున పోరాడుతున్న కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావులపై ఏదో రకంగా కక్ష కట్టి ఇబ్బంది



పెట్టాలని ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోటగిరి ప్రబోధ్ కుమార్, కొల్లం జయ ప్రేమ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కొండముక్కల సాయిబాబు, నర్సింహులు, వాసిపోయిన మోహన్ రావు కాపుల సూరిబాబు, రావూరి రవికిరణ్, గోసుల శ్రీనివాస్, నరేష్, రామకృష్ణ, తమాషాయ్య, ప్రదీప్, నాగరాజు, పూజల లక్ష్మి, తెల్లం రాణి, రవికుమారి, ప్రియాంక, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## కేసీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండం

**అన్నపురెడ్డి పల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు**



**అన్నపురెడ్డిపల్లి జనవరి 30 (జనంసాక్షి)**
సిట్ నోటీసుల పేరుతో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ని ముట్టుకోవాలని చూస్తే రాష్టం అగ్నిగుండంగా మారుతుందని, ఆ అగ్నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహుతి కాకతప్పదు కేసీఆర్ కి సిట్ నోటీసులు అందజేయడాన్ని ఖండిస్తూ నేడు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి అన్నపురెడ్డి పల్లి మండల కేద్రం లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయటం జరిగింది ఈ సందర్భంగా బోయినపల్లి సుధాకర్ మాట్లాడుతూ తుగ్లక్ పిచ్చి పాలన, హిట్లర్ నియంతృత్వ పాలన కలిపితే ఎట్లా ఉంటదో రేవంత్ రెడ్డి పరిపాలన అట్లా ఉంది. నడిరోడ్డు మీద హత్యలు జరుగుతుంటే పట్టించుకోవట్లేదు, వేల కోట్ల రూపాయల స్కాములు జరుగుతుంటే పట్టించుకోవట్లేదు. దొడ్డి దారిన అవినీతి సంపాదన మీద ఉన్నంత ధ్యాస పరిపాలన మీద లేదు. ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేశారు. రేవంత్ రెడ్డి ఏకైక లక్ష్యం కేసీఆర్ ను మానసికంగా ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే నిత్యం ఎక్కడ ఏ సమావేశాలు, సభలైనా కేసీఆర్ మీద తిట్ల పురాణం వినిపిస్తుంది.60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ను ఎడారిగా మార్చి వివక్షకు గురిచేసి తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు లేక, కరెంటు లేక వలసలు పోతే తప్ప బతకలేని పరిస్థితి తయారయ్యింది. ఈ తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజానీకం కోసం కేసీఆర్ అనే వ్యక్తి నడుంబిగించి నిద్రాహారాలు మాని, కోట్లాది మందిని లక్షలాది మందిని పోగు చేసి ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత కేసిఆర్, తొండలు గుడ్లు పెట్టే భూములలో సైతం సిరులు పండించిన ఘనత కేసీఆర్ ది అటువంటి కెసిఆర్ మీద లేనిపోని కథలు సృష్టించి ఆరోపణలతోని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులని తొత్తులుగా మార్చుకొని కేసీఆర్ని ఇబ్బంది పెడదాం అనుకుంటే కరెంటు తీగలు పట్టుకున్నట్టే అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఉప అధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరావు, మాజీ ఎంపీపీ సున్నం లలిత, మాజీ ఎంపీటీసీ కృష్ణా రెడ్డి, చల్లా రాంబాబు, పెద్దగోడ్ల పుల్లారావు, భారత రాంబాబు, జామలయ్య, చల్లా రమేష్, గోపి, పనుగంటి రాఘవులు, ఇనపనూరు రాంబాబు, వాడే రాంబాబు, లకావత్ సత్యనారాయణ, వడ్డే సత్యం, పర్సు మాధవ్, మడి సూర్యం, తాటి భద్రం, చిన్నం నాగేశ్వరావు, బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతివనమా.. స్మశాన వాటికా..

**బూర్గంపహాడ్ జనవరి 30 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పల్లెల్లో పచ్చదనం పెంపొందించడానికి, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనాలు ఇప్పుడు స్మశానవాటికలుగా మారుతున్నాయి. తాజాగా మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతివనంలో చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారాలు చేసి అక్కడే అక్రమంగా సమాధి నిర్మాణం చేపట్టిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సారపాక ముత్యాలమ్మపేట కు చెందిన ఓ మహిళ మృతిచెందగా ఆమెను తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతివనంలో దహనం చేసి అక్కడే ఆ మహిళ కుటుంబసభ్యులు సమాధిని సైతం అక్రమంగా నిర్మించారు. ఈ తంతు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కు శుక్రవారం తెలియడంతో హుటాహుటీన పల్లెప్రకృతివనం వద్దకు చేరుకుని అక్రమంగా నిర్మించిన సమాధిని పరిశీలించారు. ఈ సమాధి నిర్మాణానికి సంబంధించి ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్సైలకు ఫిర్యాదు చేస్తామని తక్షణమే ఈ సమాధి తొలగిస్తామని వివరణ ఇచ్చారు.




# కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

## సిట్ నోటీసుల జారీ పట్ల బీఆర్ఎస్ ధర్నా

**బూర్గంపహాడ్ జనవరి 30 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కేసు అంటూ సిట్ నోటీసులు జారీచేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సారపాక ప్రధాన సెంటర్లో పట్టణ కమిటీ అధ్యక్షుడు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో నాయకులు నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై సిట్ నోటీసులు జారీచేయడాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాకనే ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతుందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్ కు సిట్ నోటీసులు పంపడం యావత్ తెలంగాణకే అవమానమన్నారు. ప్రజా ఉద్యమాలను నడిపించి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహానుబావుడు కేసీఆర్ ను కాంగ్రెస్ సర్కార్ సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి అవమానించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఈ ఘటనపై మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ తప్పుడు చర్యలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుడంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి, వార్డుసభ్యులు తిరుపతి ఏసోబు, టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మీచైతన్యరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుపాకుల రవికుమార్, బెజ్జంకి కనకాచారి, పంగి సురేష్, దాసరి మోహన్, చట్టు ఆంజనేయులు, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువులతో పాటు

# ఆటల్లోనూ రాణించాలి

### మండల స్థాయి చీఫ్ మినిస్టర్ క్రీడలు ప్రారంభం

**చంద్రుగొండ,జనవరి 30 (జనంసాక్షి):**

విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో నూ రాణించాలని ఎంపీడీవో అశోక్ తహసిల్దార్ సంధ్యారాణి సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్నపాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మండల స్థాయి చీఫ్ మినిస్టర్ కప్ క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలను తహసిల్దార్ సంధ్యారాణి వైస్ ప్రిన్సిపాల్ వినీత సర్పంచులు ఇస్లావత్ రుక్మిణి పద్మ కొడెం కృష్ణవేణి ఫిజికల్ డైరెక్టర్ సృజనాలు గావించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆటలో గెలుపోటములు సహజమని ఎస్సై శివరామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దుకూరు వైస్ సర్పంచ్ శ్రావణ్ గ్రామస్తులు నల్లమోతు వెంకటనారాయణ ఉపాధ్యాయులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక స్టాక్ పాయింట్ సీజ్

### సర్పంచ్ సమాచారంతో స్పందించిన రెవెన్యూశాఖ

**బూర్గంపహాడ్ జనవరి 30 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు గోదావరి ఒడ్డు సమీపంలో ఇసుక అక్రమారులు నిల్వచేసిన ఇసుక స్టాక్ పాయింట్ను తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గోదావరి ఒడ్డున తాళ్లగొమ్మూరు ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంతో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ స్పందించి రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో ఆరి వీర్రాజు, జీపీవో ప్రసాద్, వెంకన్నలు సంఘటనా స్థలానికి వెళ్లి ఇసుక స్టాక్ పాయింట్ను సీజ్ చేశారు. మహిళా సర్పంచ్ అయినప్పటికీ ధైర్యంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఇలాంటి చర్యలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ వేప వృక్షాలను అమ్ముకున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ

**నల్లగొండ, జనవరి 30 (జనంసాక్షి)**

భారీ వేప వృక్షాలను అమ్ముకున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ అన్నారు.నల్గొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి జాతీయ రహదారి నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు గత 15 సంవత్సరాల క్రితం 70 చెట్లను నాటినటువంటి భారీ వేప చెట్లను కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నటువంటి పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆ వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పచ్చదనం పర్యావరణాన్ని కాపాడాలని భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని నల్గొండ ఆర్డీవో ఫోన్ ద్వారా సమాచారం అందించి చిట్యాల తాహశీల్దార్ బి .విజయకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ వినతిపత్రం అందజేయడం జరిగింది. గ్రామ జిపిఓ రాణి విచ్చేసి నరికివేత ను ఆపి పూర్తి విచారించగా అక్కడున్నటువంటి వ్యక్తులు పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతం చెప్పడం వల్లనే నరికి వేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యుత్ అధికారులను ఫారెస్ట్ అధికారులను ఫోన్లో సంప్రదించగా మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు దానికి మాకు ఎలాంటి సంబంధం లేదని వివరణ ఇవ్వడం జరిగింది.



# కేసీఆర్పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి

## మండలపల్లి హైవేపై బీఆర్ఎస్ భారీ నిరసన

దమ్మపేట జనవరి30,(జనంసాక్షి):
తెలంగాణ జాతిపిత కేసీఆర్పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కుతంత్రాలను నిరసిస్తూ దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలపల్లి క్రాస్ రోడ్డు (హైవే) పై భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, గత పది నెలలుగా పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించడానికి బీఆర్ఎస్ అధినాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. 14 ఏళ్ల పోరాటంతో తెలంగాణ సాధించి, పదేళ్ల పాలనలో రాష్ట్ర రూపురేఖలు మార్చిన అచ్చమైన తెలంగాణ వాది కేసీఆర్ అని కొనియాడారు.హరీష్ రావు, కేటీఆర్ తర్వాత ఇప్పుడు సాక్షాత్తు కేసీఆర్కు సిట్ నోటీసులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేయాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఈ రాజకీయ నాటకాలను స్వస్తి పలికి, అక్రమ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు,మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు,యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,సర్పంచ్ లు కొమరం సుశీల, యట్ల రామదాసు, ఊప సర్పంచ్ రామకృష్ణ,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వ రాజకీయ కుట్రలను తిప్పికొడతాం

### బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్

